మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శనివారం | 22-08-2025 | సంపుటి : 14 | సంచిక :78 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Saturday | 22-08-2025 | Volume :14 | Issue:78 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## ఆ శాఖలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల



హైదరాబాద్, ఆగస్టు22(ఆంధ్రజ్యోతి): తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి రేవంత్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్‌లో 1616, ఆర్టీసీ హాస్పిటల్‌లో 7 పోస్టులు భర్తీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆయా దరఖాస్తులకు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ గడువు విధించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ పోస్టుల భర్తీతో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోని హాస్పిటళ్లలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరుగనున్నాయి. జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో వైద్య సేవలు మరింత మెరుగవనున్నాయి. పల్లెలకు స్పెషాలిటీ వైద్య సేవలు చేరువ అవనున్నాయి. ఆరోగ్యశాఖలో ఇప్పటికే సుమారు 8 వేల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. మరో 7 వేల పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.

# బడి పిల్లలకు కేంద్ర సర్కార్ స్కాలర్‌షిప్‌లు



హైదరాబాద్, ఆగస్ట్ 22: దేశ వ్యాప్తంగా ఉన్న ఓబీసీ, ఈబీసీ, డీఎన్టీ వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 2025 నోటిఫికేషన్ విడుదలైంది. యేటా విద్యార్థులకు ప్రోత్సాహకంగా కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం యశస్వి స్కాలర్‌షిప్‌ను ఈ ఏడాది కూడా అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో గుర్తింపు పొందిన పాఠశాల్లో 9, 10 తరగతులు చదివే విద్యార్థులకు ఏడాదికి రూ.75 వేలు, అలాగే 11వ, 12వ తరగలు చదువుతున్న విద్యార్థులకు ఏడాదికి రూ.1,25,000 వరకు ఈ స్కాలర్‌షిప్ కింద అందిస్తోంది. దరఖాస్తు చేసుకునే విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ. 2.5 లక్షలలోపు ఉండాలి. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆగస్ట్ 31వ తేదీ లోపు నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్లో నుంచి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చారు. 2025లో ప్రతిభకనబరచిన విద్యార్థులను మాత్రమే ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపిక చేస్తారు. ఇతర వివరాలు వెబ్‌సైట్ పోర్టల్‌లో చెక్ చేసుకోవచ్చు.

ఏపీ డిగ్రీ ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం.. ముఖ్యమైన తేదీలు ఇవే

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల కౌన్సెలింగ్‌కు ఉన్నత విద్యామండలి బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రవేశాల కోసం విద్యార్థులు ఆగస్టు 26వ తేదీలోపు రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని సూచించింది. రిజిస్ట్రేషన్ ఫీజు కింద ఓసీ అభ్యర్థులు రూ.400, బీసీ అభ్యర్థులు రూ.300, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.200 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. ప్రత్యేక కేటగిరీ అభ్యర్థులకు ఆగస్ట్ 25 నుంచి 28 ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని పేర్కొంది. కోర్సులు, కళాశాలల ఎంపికకు వెబ్ ఐచ్ఛికాలను ఆగస్ట్ 24 నుంచి 28 వరకు నమోదు చేసుకోవడానికి అవకాశం ఇచ్చారు.

వెబ్ ఐచ్ఛికాలలో మార్పులు చేసుకోవడానికి ఆగస్ట్ 29న అవకాశం ఉంటుంది. ఇక ఆగస్ట్ 31న సీట్ల కేటాయింపు ఉంటుంది. సెప్టెంబరు ఒకటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ తరగతులు ప్రారంభమవుతాయి. ఈ మేరకు డిగ్రీ ప్రవేశాలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. ఆసక్తి కలిగిన విద్యార్థులు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

## మంత్రి సీతక్క కృషి..

### తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం



వరంగల్, ఆగస్టు22, (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి పనుల కోసం తెలంగాణ ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసింది. పంచాయతీ రాజ్ శాఖ నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాకు నిధులు విడుదల అయ్యాయి. మంత్రి సీతక్క చొరవతో పంచాయతీరాజ్ శాఖకు రూ.1200 కోట్లు నిధులు విడుదలయ్యాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ఇంటిగ్రేటెడ్ భవనాలు, అదేవిధంగా ఎంపీపీ భవనాలకు నిధులు మంజూరయ్యాయి. మరోవైపు.. మహబూబాబాద్ జిల్లాలోని గంగారం, కొత్తగూడ మండలాల్లో మంత్రి సీతక్క పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పథకాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఉద్ఘాటించారు మంత్రి సీతక్క. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని స్పష్టం చేశారు. గృహజ్యోతి పథకం కింద రూ.500లకే సబ్బిడీ గ్యాస్ పంపిణీ చేస్తున్నామని వివరించారు. ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించాలని మంత్రి సీతక్క కోరారు.

## హైకోర్టులో కేసీఆర్, హరీష్ రావులకు షాక్!

హైదరాబాద్, ఆగస్టు 22: కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేసీఆర్, హరీష్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగుతోంది. అందులో భాగంగా శుక్రవారం కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్న హైకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ఉంటే.. దానిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో నిరాశ ఎదురైనట్లు అయింది.కోర్టులో ఈ రోజు వాదనలు ఇలా..

పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు అడ్వకేట్ జనరల్ (ఏజీ) శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అందిన నివేదకను అసెంబ్లీలో ప్రవేశపెడతామని కోర్టుకు స్పష్టం చేశారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంటే.. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కోర్టుకు ఏజీ వివరించారు.అంతలో హరీష్ రావు తరఫు న్యాయవాది సుందరం తన వాదనలు వినిపిస్తూ.. మొత్తం కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ వారిపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని కోరుతున్నామని కోర్టు దృష్టికి న్యాయవాది సుందరం తీసుకు వెళ్లారు.




అంతేకాకుండా.. జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో కంటే.. ముందే మీడియాకు ఇచ్చి.. తమ పిటిషనర్ల పరువుకు భంగం కలిగించారని కోర్టుకు న్యాయవాది సుందరం తెలిపారు. తమకు 8%దీ, 8జ% కింద నోటీసు ఇవ్వలేదని కోర్టుకు తెలిపారు. దీంతో హైకోర్టు న్యాయమూర్తలు జోక్యం చేసుకుని.. 8%దీ% నోటీస్ కాకుండా సెక్షన్ 5(1) ఎందుకు ఇచ్చారంటూ ప్రభుత్వ తరఫు నాయ్యవాది ఏజీని సూటిగా ప్రశ్నించారు. తాము ఇచ్చిన నోటీస్ 8%దీ% లాంటి నోటీసని

2 లో

## వైఖరి మార్చుకోవాలి..

హైదరాబాద్: వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ముగిశాయి. 21 రోజుల వాడివేడిగా సాగిన పార్లమెంట్ సమావేశాలు ఇవాల్టీ(ఆగస్టు 22)తో ముగిసినట్లు బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్ అలజడి, అల్లర్లు చేస్తూ.. ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేలా వ్యవహరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ద్వంద నీతి అవలంబించిందని విమర్శించారు. మణిపూర్, ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరగాలని మొదట డిమాండ్ చేసిందని పేర్కొన్నారు. రాజ్యసభలో ఆపరేషన్ సింధూర్ చర్చలో పాల్గొనకుండా తోకముడిచిందని ఆయన ఎద్దేవా చేశారు.ఎంపీ లక్ష్మణ్ ఇవాళ మీడియాతో మాట్లాడారు.. పదిహేను బిల్లులు ఉభయ సభల్లో ఆమోదం తెలిపితే ఒక్క చర్చలో కూడా కాంగ్రెస్ పాల్గొనలేదని తెలిపారు. చర్చలో పాల్గొనకుండా కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్‌కి ఎజెండా లేకుండా పోయిందని విమర్శించారు. పార్లమెంట్‌లో లేని చర్చకు ఆరోపణలతో రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. చరిత్మకమైన బిల్లులో కాంగ్రెస్ ఎక్కడ

2 లో



## కేంద్రం మెడలు వంచైనా తీసుకొస్తాం

హైదరాబాద్, ఆగస్టు 22 రాష్ట్రంలో సాగుకు సరిపడా యూరియా కేటాయించాలని వానాకాలం సీజన్ మొదలైనప్పటి నుంచి లేఖలు రాస్తున్నా, ఢిల్లీ వెళ్లి విజ్ఞప్తులు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అరకొరగానే యూరియాను సరఫరా చేస్తోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే కేంద్రం మెడలు వంచైనా సరే... రాష్ట్రానికి యూరియా తీసుకొస్తామన్నారు. హైదరాబాద్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... చైనా నుంచి దిగుమతి కావాల్సిన యూరియాను తెప్పించడంలో కేంద్రప్రభుత్వం పూర్తి గా



విఫలమైందన్నారు. జియో పాలిటిక్స్ పరిస్థితులు వివరించకుండా కేంద్రం గందరగోళ పరిస్థితులను సృష్టిస్తోందన్నారు. పార్లమెంటు ఆవరణలో

2 లో

## రాష్ట్ర బీజేపీ చీఫ్ అరెస్ట్..

హైదరాబాద్, ఆగస్టు 22: గ్రేటర్ హైదరాబాద్‌లోని ప్రజా సమస్యలై సెక్రటేరియ్ వద్ద నిరసన కార్యక్రమానికి బీజేపీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో చేవెళ్ల పర్యటనలో ఉన్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్

2 లో



# హైకోర్టులో కేసీఆర్, హరీష్ రావులకు షాక్!

కోర్టుకు ఏజీ తెలిపారు. హరీష్ రావు, కేసీఆర్ అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఈ సందర్భంగా కోర్టుకు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో ఈ నివేదిక పెట్టిన తర్వాతే చర్యలు తీసుకుంటామన్న ఏజీ వెల్లడించారు. ఆ క్రమంలో ఈ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటుందని కోర్టుకు ఏజీ వివరించారు.
బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు పగుళ్లు ఏర్పాడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 13 నెలల పాటు వందలాది మందిని విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌లను సైతం విచారించి.. కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కర్మ, కర్త, క్రియా అంతా కేసీఆర్ అంటూ ఈ విచారణలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ఈ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై గురువారం విచారణ జరిపింది.
ఈ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన అనంతరం బీఆర్ఎస్ అగ్రనేతలపై చర్యలు ఉంటాయా? లేకుంటే ముందే ఉంటాయా అంటూ ఏజీని తెలంగాణ హైకోర్టు ప్రశ్నించింది. దీనిపై తమకు రేపటి వరకు గడువు ఇవ్వాలని కోరింది. దీంతో శుక్రవారం ఈ కేసును హైకోర్టు విచారించింది. దీంతో హైకోర్టు న్యాయమూర్తులు పై విధంగా స్పందించారు.

# వైఖరి మార్చుకోవాలి..

చర్చకు రాలేదని స్పష్టం చేశారు. జైల్లో అవినీతి నేతలు ఉండాలని బిల్లు పెడితే కాంగ్రెస్ నేతలు దాన్ని అడ్డుకొని బిల్లులు చించేశారని చెప్పుకొచ్చారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెడతామని చెప్పారు కానీ ఇప్పుడు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రజలను భ్రమలకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సదుర్శన్ రెడ్డి తెలుగు ప్రైడ్ అని రేవంత్ రెడ్డి అంటున్నారని లక్ష్మణ్ పేర్కొన్నారు. గతంలో పీవీ నరసింహారావును కాంగ్రెస్ ఎలా ఇబ్బంది పెట్టిందో చూశామని తెలిపారు. టి.అంజయ్యను ఏ విధంగా అవమానించారో ప్రజలకు తెలుసని చెప్పుకొచ్చారు. తెలుగు వారైనా వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పోటీ చేస్తే అప్పుడు కాంగ్రెస్ ఎందుకు మద్దతు ఇవ్వలేదని ప్రశ్నించారు. తెలుగు వాడి ఆత్మగౌరవం కోసం ఆరోజు %టీ=% పార్టీ పెట్టారని గుర్తు చేశారు. ఆయనను రాజకీయాల్లో నైతిక విలువలు లేకుండా చేశారని కాంగ్రెస్ విమర్శించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎమర్జెన్సీ రోజుల్లో అధికారాన్ని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని ధ్వజమెత్తారు. పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ నైజం బయటపడిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి వారి వైఖరి మార్చుకోవాలని లక్ష్మణ్ హితవు పలికారు.

# కేంద్రం మెడలు వంచైనా తీసుకొస్తాం

కాంగ్రెస్ ఎంపీల ఆందోళనతో రాష్ట్రానికి ఈ వారంలో 50 వేల టన్నుల యూరియా సరఫరా చేయడానికి అంగీకరించిందని తెలిపారు. అదేవిధంగా గత 5నెలల లోటును కూడా భర్తీచేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిషన్‌రెడ్డి ఈ విషయంలో చొరవ తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా యూరి యా సరఫరాలో సమస్యలుంటే... ఒక్క తెలంగాణలోనే ఉన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారని తుమ్మల అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు రైతుల సమస్యను రాజకీయానికి వాడుకుంటున్నారని విమర్శించారు. విదేశాల నుంచి ఇంపోర్టెడ్ యూరి యా రాలేదని, దేశీయ ఉత్పత్తి కూడా సక్రమంగా లేదని బీజేపీ శ్రేణులు నిజాలు ఒప్పుకోవాలని సూచించారు.యూరి యా కొరతపై జరుగుతున్న ఆందోళనల వెనక కొన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయని తుమ్మల ఆరోపించారు. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ నేతలు... ప్రాజెక్టుల గేట్లుఎత్తుతాం! బటన్లు నొక్కుతాం! అని సొల్లు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వ్యవసాయ యంత్రాలు, పనిముట్లపై 12 శాతం జీఎస్టీ విధించడం రైతులకు ఆర్థికభారంగా మారిందని, చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయ పనిముట్లు కొనలేకపోతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వ్యవసాయ పరికరాలను జీఎస్టీ నుంచి మినహాయించాలని విజ్ఞప్తి చేస్తూ గురువారం ప్రధానమంత్రి మోదీకి లేఖ రాశారు. లేఖ ప్రతులను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌లకు పంపించారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న రైతులకు మేలు కలిగేలా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని కోరారు. అదేవిధంగా వ్యవసాయ అధికారులతో మంత్రి తుమ్మల గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యూరియా నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, రవాణా సమస్యలుంటే కలెక్టర్లతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రైవేటు డీలర్లు యూరియాను బ్లాక్ చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డీలర్లు ఎక్కువ ధరకు యూరియా అమ్మితే కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. నానో యూరియాను వినియోగించేలా రైతులను ప్రోత్సహించాలని, పట్టాదారు పాసుపుస్తకాల ప్రకారం యూరియా అమ్మే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# రాష్ట్ర బీజేపీ చీఫ్ అరెస్ట్..

రావును మొయినాబాద్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో అక్రమ అరెస్టులతో రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకనే ప్రయత్నం చేస్తుందని బీజేపీ రాష్ట్ర చీఫ్ రామచందర్ రావు మండిపడ్డారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఆయన్ని ఎందుకు అరెస్ట్ చేశారని ఈ సందర్భంగా పోలీసులను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం గత బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తుందని మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తల అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవాలనుకుంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. అయినా బీజేపీ అంటే అంత భయమెందుకు అని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేస్తున్న బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు అని అభివర్ణించారు. తక్షణమే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అరెస్టయిన బీజేపీ కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

---

**నమస్తే హైదరాబాద** వినుకొండ పట్టణంలో గల జీవాలయం నందు ప్రత్యేక అవసరాల విద్యార్థుల కోసం ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు శుక్రవారం ప్రారంభించారు.జీవి మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతోందని చెప్పారు. సమాజంలో వారిని ఉన్నతంగా చూడడమే కాకుండా వారికి ఆత్మవిశ్వాసాన్ని కల్పించడం చాలా అవసరమని, అందుకు ఈ శిబిరం ఎంతగానో తోడ్పడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,నాయుకులు, తదితరులు పాల్గొన్నారు.

# చలో సెక్రటేరియట్ ముట్టడి..

## వెళ్లిన బిజెపి నేతలను అరెస్ట్ చేసి అంబర్పేట పోలీస్ స్టేషన్ కు తరలింపు



**ఉప్పల్, ఆగస్టు 22( నమస్తే హైదరాబాద్ ):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ఇచ్చిన పిలుపుమేరకు సేవ్ హైదరాబాద్ సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం లో భాగంగా ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫనీంద్ర ఆధ్వర్యంలో సెక్రటేరియట్ చేరుకోవడం
జరిగింది చేరుకునే క్రమంలో లిబర్టీ అంబెడ్కర్ బొమ్మ వద్ద పోలీసులు అడ్డుకోవడంతో



వాగ్వివాదం జరిగింది. పోలీసులు అరెస్ట్ చేసి అంబర్ పెట్ పోలీస్ స్టేషన్ తరలించారు. అరెస్ట్ అయిన వారిలో నాయకులు గొనె శ్రీకాంత్ , గొనె అంజయ్య, చిలుకా నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు దత్త సాయి, ఆడెపు రమేష్ , వెంకట్ ముదిరాజ్ , సునీల్ , బాలరాజ్, కుమార్ యాదవ్ , గంజి శ్రీకాంత్, పోలోజు శ్రీనివాస్ చారి ఉన్నారు. ఈ సందర్భంగా మార్నేని ఫణిందర్ మాట్లాడుతూ
ప్రజా పాలన అంటూ ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి తెలంగాణకు అవసరం లేదన్నారు.
కాంగ్రెస్ పార్టీకి – ఢిల్లీ పర్యటనలకే సీఎం పరిమితమయ్యారన్నారు.పురపాలక శాఖ మంత్రిగా కమిషన్లకే పనిచేసే రేవంత్ రెడ్డి తెలంగాణకు అవసరం లేదని ప్రజలు అంటున్నారని అన్నారు.ప్రజల కోసం %–% తెలంగాణ కోసం బిజెపి పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

# ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి

**ఎమాల బస్తి రూ.92 లక్షలు తో జరుగుతున్న డ్రైనేజ్ నిర్మాణ పనులు**
**-పనులను పరిశీలించిన కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్, ఆగస్టు 22 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ డివిజన్ మాల బస్తిలో లో రూ. 92 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.



డివిజన్ లోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణాలను చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.
ఉప్పల్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా, ఆదర్శ డివిజన్ గా తీర్చి దిద్దుతున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ. రాజ్ కుమార్, లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి,అలుగులా అనిల్, బూత్కూరు మదన్ గౌడ్, కిషోర్ ,సంగీవ,రవి,నర్సింగరావు,వేణు,పద్మారావు,దశరత్,బాబు,నవీన్,కుమార్,శ్రీను,ప్రశాంత్,బాలు వర్ధన్,కన్ని నయీం భాయ్,రియాజ్,అతీఫ్,వహీద్,ఆసిఫ్,జాఫర్,ఈశ్వర్,జంగయ్య,ఎల్.నవీన్ కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు ,భవనాలు,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, ఆగస్టు 22 ( నమస్తే హైదరాబాద్ ):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిశారు. ఉప్పల్ లో వరంగల్ జాతీయ రహదారిపై సాగుతున్న పనులు గురించి చర్చించడం జరిగింది.ఏకకాలంలో ఎలివేటెడ్ కారిడార్, రహదారి పనులు ప్రారంభమయ్యాయి. కారిడార్, రహదారి విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు సానుకూలంగా స్పందించడంతో పాటు వెంటనే కారిడార్, రహదారి పనులను చేపట్టాలని మొదట పనులు మొదలు పెట్టాలని జీహెచ్ఎంసీ చేయగా తాజాగా జిహెచ్ఎంసి కాకుండా ఆర్ అండ్ బీ శాఖల అధికారులకు



ఆదేశించడంతో పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు.ఉప్పల్–నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులను చేపట్టి ఏడేళ్లు దాటింది. సగం కూడా పనులు కాలేదు. మరోవైపు కింద రహదారి ఇటీవల కురుస్తున్న వర్షాలతో గుంతలు పడి అధ్వానంగా మారిందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ రెండు రకాల పనులను సమన్వయంతో సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఆర్ అండ్ బీ ఆదేశించడంతో పనులు చకచక సాగుతున్నాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** శుక్రవారం జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ఆధ్వర్యంలో కె పి హెచ్ బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీసు నందు డాక్టర్,పద్మభూషణ్ , పద్మవిభవిషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలను టీటీడీ బోర్డు మెంబర్ బి .మహేందర్ రెడ్డి ,తెలంగాణ జనసేన పార్టీ ఇంచార్జ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాదారం రాజలింగం,వీర మహిళా అధ్యక్షురాలు కావ్య మండపాక, ప్రచార కమిటీ కార్యదర్శి సాగర్ ( ఆర్కే నాయుడు) సమక్షంలో కేక్ కట్ చేసి మెగాస్టార్ చిరంజీవి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు నియోజకవర్గ నాయకులు యెడమ రాజేష్ , దామోదర్ రెడ్డి , సంపత్ నాయక్,సురేష్ రెడ్డి,నందగిరి సతీష్, రామలింగం, శిరీష, నిహారిక,నిఖిత తదితరులు పాల్గొని చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# గోల్డెన్ మటన్ అండ్ చికెన్ సెంటర్ ను లాంఛనంగా ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 22 ( నమస్తే హైదరాబాద్ ):** చిల్కానగర్ డివిజన్ లోని ప్రశాంత్ నగర్ రిలయన్స్ మార్ట్ పక్కన నూతనంగా ఇబ్రహీం జకీరియా, గౌస్ లు ఏర్పాటు చేసిన గోల్డెన్ మటన్ %ఊ% చికెన్ సెంటర్ ని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా సొంత వ్యాపారాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా గొప్ప విషయమని ప్రజలకు మెరుగైన, సరసమైన ధరలకు మటన్ ని చికెన్ ను అందించాలని అదేవిధంగా వారి వ్యాపారం అంచలంచలుగా ఎదిగి వారు బాగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్రెడ్డి, కోకొండ జగన్, బాలకృష్ణ గౌడ్, బజార్ జగన్నాథ్ గౌడ్, రామాంజనేయులు, శ్యామ్, ఎండీ. అసద్, మార్క శీను, ఫారూఖ్, ఉబేద్, రాకేష్ , తిరుపతి సాయికిరణ్ ప్రవీణ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# చెట్ల కొమ్మలను తొలగింపు కార్యక్రమం చేపట్టిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్, ఆగస్టు 22 ( నమస్తే హైదరాబాద్ ):**హబ్సిగూడ డివిజన్ లో ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో పలు కాలనీలో వృక్షాలకు తగులుకొని విద్యుత్ తీగలు ఉండడం పరిశీలించిన ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ స్పందించారు. రాబోయే వినాయక చవితికి ప్రజలు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండడానికి ముందే జాగ్రతలు తీసుకొని విద్యుత్ తీగల కు ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమం చేపట్టారు . ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో పోలీసులు సూచించే సూచనలు పాటిస్తూ జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత అధికారులు దృష్టి కానీ తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ ముందస్తు అరెస్ట్






**ఉప్పల్, ఆగస్టు 22 ( నమస్తే హైదరాబాద్ ):** భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు సేవ్ హైదరాబాద్ పేరిట శుక్రవారం సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం చేపట్టగా ముందస్తుగా హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ ను ఉప్పల్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కినేని చేతన హరీష్ మాట్లాడుతూ హైదరాబాద్ ప్రజలు అనునిత్యం సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుందని ఆమె ఆరోపించారు. పాలకులను ప్రశ్నించేందుకు బిజెపి పార్టీ ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. ముందస్తు అరెస్టులు చేసినంత మాత్రాన ప్రజా సమస్యలపై నిలదీయడం బిజెపి పార్టీ మానదని వెల్లడించారు.

# సిక రవి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**ధర్మసాగర్(నమస్తే హైదరాబాద్ ):** ధర్మసాగర్ మండలం,కరుణాపురం గ్రామంలో మాజీ ఎంపీటీసీ,మాజీ బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సిక రవి తండ్రి సిక కనుకయ్యా మరణించగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వారి స్వగృహానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సెక్రటేరియట్ ముట్టడి లో పాల్గొన్న జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, అరెస్ట్





**ఉప్పల్, ఆగస్టు 22 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల (సేవ్ హైదరాబాద్) గ్రేటర్ హైదరాబాద్ లో కరెంట్ షాక్ తో ఈ మధ్యనే చాలా మంది ప్రాణాలు కోల్పోవడం వీదీ దీపాల సమస్య, రోడ్లు, విద్యుత్ స్తంభాలు తీగల ద్వారా ప్రమాదకరమైన పరిస్థితి,డ్రైనేజీ వ్యవస్థ,మంచినీటి సమస్య ఇతర ప్రభుత్వ అశ్రద్ధకు నిరసనగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు పిలుపుమేరకు సెక్రటేరియట్ ముట్టడిలో పాల్గొని అరెస్ట్ అయిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ తో పాటు జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి, సీనియర్ నాయకులు రాజిరెడ్డి, గంధ మల్ల గోపి, క్రాంతి కుమార్ మంజుల వాణి తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పోచారం ఆగస్టు 22 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలో పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ నాయకులు అందరూ మున్సిపల్ కార్యాలయం చేరుకొని పోచారం మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ నిత్యానందని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడమైనది. సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పోచారం మున్సిపల్ పరిధిలో అన్ని గ్రామాల ప్రజలు నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధిలో ముందుండి నడిపించే అక్రమాలకు తావు లేకుండా పోచారం మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆదర్శప్రాయంగా జిల్లా వ్యాప్తంగా తీర్చి విధంగా చర్యలు తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కర్రె రాజేష్(మండల అధ్యక్షులు), బాలగోని వెంకటేష్ గౌడ్ (మాజీ స్థానిక కౌన్సిలర్), మెట్టు గణేష్ (జనరల్ సెక్రెటరీ) యూసుఫ్, అంజన్ గౌడ్, బద్రి హేమంత్, మల్లికార్జున్ రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, బద్దం వెంకట్రెడ్డి, మార్కెటింగ్ డైరెక్టర్ నరసింహ, విజయ్ రెడ్డి, సిహెచ్ పరమేష్ యాదవ్, ఎర్ర రాజు, శాంత కుమార్, భాస్కర్ రెడ్డి, నరేష్ గౌడ్, సహదేవ్, సగ్గు శీను, లక్ష్మణ్, శ్రీశైలం, దర్శన్, వెంకటరెడ్డి, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్ర మాధవి, వంగాల లక్ష్మి, యూత్ కాంగ్రెస్ వినోద్ మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలకు హాజరైన బండి రమేష్

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను కె పి హెచ్ బి కాలనీ రమ్య గ్రౌండ్ లో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరయ్యారు.చిరంజీవి కి శుభాకాంక్షలు, అభిమానులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ స్వయంకృషితో తనదైన నటనతో సినీ రంగంలో పద్మ విభూషణ్ స్థాయికి ఎదిగిన నిత్య కృషివరుడు చిరంజీవి అని కొనియాడారు. ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భావంలోనూ తనకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చిన ప్రోత్సహించిన చిరంజీవి యువత లోని టాలెంట్ ని గుర్తించి వారికి అవకాశాలను కల్పించడంలోనూ ఎంతో ముందుంటారన్నారు. తన ట్రస్టు ద్వారా రక్తదానం నేత్రదానం చేయడం ద్వారా ఎంతోమందికి ప్రాణదానం, కంటి చూపును కల్పించడం తో సమాజానికి తన వంతు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న చిరంజీవి యువతకు ఆదర్శప్రాయుడనీ రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చు రాజు, గాలి బాలాజీ, లక్ష్మయ్య, పట్లోళ్ల నాగిరెడ్డి , గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,



కొప్పిశెట్టి దినేష్ ,గంధం రాజు, నరసింహారావు, ఫణి కుమార్, బచ్చు మళ్ళీ, పి ఆర్ నాయుడు, శివ చౌదరి, కామినేని వాసు ,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపాలను ఎందుకు బీమా చేస్తారు? పాలసీ వేటిని కవర్ చేస్తుందో తెలుసా..

వినాయక చవితి సమీపిస్తున్న కొద్దీ.. దేశ వ్యాప్తంగా మండపాల ఏర్పాటు జోరందుకుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు ముంబై, గుజరాత్, డిల్లీ సహా అనేక ప్రాంతాల్లో మండపాలను, గణపతి విగ్రహాలు, అలంకరణలను సిద్ధం చేస్తున్నారు. అయితే ముంబై లో మాత్రం గణపతి చతుర్థి ఉత్సవాలను జరుపుకోవడానికి ఏర్పాట్లతో పాటు తమ మండపాలకు భారీ బీమా కవరేజీని కూడా చేయిస్తున్నాయి.ఈ సంవత్సరం కింగ్స్ సర్కిల్లోని %+ాదీ% సేవా మండల్ రికార్డ్ స్థాయిలో రూ. 474.4 కోట్ల బీమా పాలసీని కొనుగోలు చేసి వార్తల్లో నిలిచింది. ఇది భారతదేశంలోని ఏ గణేష్ మండపం కూడా ఇప్పటి వరకూ చేయించని అత్యధిక బీమా పాలసీ. ప్రభుత్వ యాజమాన్యంలోని న్యూ ఇండియా అస్యూరెన్స్ అందించే ఈ పాలసీ అలంకరించబడిన వినాయక విగ్రహం. గణపయ్యకి అలంకరించే బంగారు, వెండి ఆభరణాల నుంచి పండుగ సమయంలో సేవ అందించే వందలాది మంది స్వచ్ఛంద సేవకుల వరకు ప్రతిదానికీ వర్తిస్తుంది. అయితే ఈ పాలసీలో కవర్లో చేర్చబడినవి మండప సాధారణ భీమా పాలసీ కవర్ చేస్తుంది. భీమా పాలసీ వేటిని కవర్ చేస్తుందంటేస్వచ్ఛంద సేవకులు, కార్మికులు %-% అతిపెద్ద వాటా వంటవారు, పూజారులు, సెక్యూరిటీ గార్డులు, వాలెట్ సిబ్బంది, ఇతరుల రక్షణ కోసం కేటాయించబడింది. మండప నిర్వహణ చేస్తున్న సమయంలో గాయం లేదా మరణం సంభవించినప్పుడు పరిహారం అందిస్తారు.ఆభరణాలు, వస్తువులు %-% ఈ సంవత్సరం ఆభరణాల విలువ ?67 కోట్లు. ఇది 2024లో ?43 కోట్లుగా ఉంది. దీనికి కారణం బంగారం, వెండి ధరల పెరుగుదల అని తెలుస్తోంది.ప్రజా బాధ్యత ౧ భారీ సమావేశాలకు సంబంధించిన నష్టాలకు వ్యతిరేకంగా ?30 కోట్లు.అగ్ని , ప్రమాద కవరేజ్ %-% ఫిక్చర్లు, ఫర్నిచర్, పండుగ ప్రాంగణాలకు.విస్తృత ప్రమాద రక్షణ ౧ అగ్నిప్రమాదం, దొంగతనం, భూకంపం, ప్రమాదాలు, నిమజ్జనం ఊరేగింపుల సమయంలో అత్యవసర పరిస్థితులతో సహా మండపం బీమా 2023లో ?360.40 కోట్లు, 2024లో ?400.58 కోట్లు, ఇప్పుడు 2025లో ?474.4 కోట్లు ఇలా క్రమంగా పెరుగుతూ వస్తుంది. వేడుకల స్థాయి, బంగారం, వెండి సమర్పణలతో పెరుగుతున్న విలువను ఈ భీమా ప్రతిబింబిస్తుంది.

# ఘట్కేసర్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు



ఘట్కేసర్ ఆగస్టు 22 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, ఇందు జ్ఞాన వేదిక త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో, బోనగిరి శాఖ ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్‌లో శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఘట్కేసర్ మునిసిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మాజీ వార్డ్ కౌన్సిలర్ బర్ల దేవేందర్, కడపోళ్ళ మల్లేష్ ఘట్కేసర్ వివేకానంద కళాశాల డైరెక్టర్ చిందం వెంకటేష్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం భక్తి, సంస్కృతి, సమైక్యతకు ప్రతిరూపంగా నిలిచింది. బాలాజీ నగర్ వీధుల వెంట శ్రీకృష్ణుని అలంకారిక ఊరేగింపు కనుల పండుగగా మారింది. కోలాటాల హోరుతో, గోపికల నృత్యాలతో ఊరేగింపు కార్యక్రమం మరింత రసవత్తరంగా సాగింది. భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుని లీలలను ఆస్వాదించారు.

# కమిషనర్ వీరారెడ్డికి ఘనంగా వీడ్కోలు



పోచారం (నమస్తే హైదరాబాద్) :మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలో పోచారం లో గురువారం నాడు పోచారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డికి ఘనంగా వీడ్కోలు చెప్పడం జరిగింది.

ఈ సందర్భంగా వీర రెడ్డి మాట్లాడుతూ పోచారం మున్సిపల్ని వీడుకోలు చెప్పడం చాలా బాధాకరంగా ఉంది, పోచారం మున్సిపాలిటీలో నాతో పని చేసే ప్రతి ఒక్క సిబ్బందికి కార్మికులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పోచారం మేనేజర్ అశోక్, రాజు, మైపాల్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా బహుమతుల ప్రధానం




సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి ( నమస్తే హైదరాబాద్ ప్రతినిధి) తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆగస్టు 18 న బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేయనైనది.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మృత్యుంజయ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్య కుటుంబంలో జన్మించి అసాధారణంగా ఎదిగి చరిత్ర సృష్టించాడన్నారు. అటువంటి వీరుల యొక్క జీవిత చరిత్ర మీద పోటీలు నిర్వహించి విద్యార్థులలో సృజనాత్మకతను పెంచడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్. మురళీధర్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ లాంటి గొప్ప వ్యక్తుల చరిత్రలను విద్యార్థులు తెలుసుకొని వారి అడుగుజాడలో నడుస్తూ,వారి ఆశయాలను నెరవేర్చాలన్నాడు.

విజేతలైన విద్యార్థులకు లయన్స్ క్లబ్ బహుమతులతో పాటు రామచందర్ గౌడ్ 1000 రూపాయలు నగదును అందచేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర గౌడ సంఘ నాయకులు రాము గౌడ్ మరియు రామచందర్ గౌడ్ గారు కళాశాల ప్రిన్సిపల్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారిచిత్రపటాన్ని బహుకరించారు

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ రమేష్ కోశాధికారి సుందర్ మరియు లయన్స్ క్లబ్ గౌరవ సభ్యులతోపాటు కళాశాల సీనియర్ ఆంగ్ల ఉపన్యాసకులు బాల్తా. శ్రీనివాస్ , సీనియర్ తెలుగు ఉపన్యాసకులు గుండగాని. శ్రీనివాస్ గారుమరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు..

# నరేన్ గార్డెన్ ను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు






నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :ఈనెల 24వ తేదీన శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు విస్తృతస్థాయి సమావేశానికి మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేస్తున్న సందర్భంగా వేదిక నరేన్ గార్డెన్ ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు ,ముఖ్య నాయకులు కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు విస్తృతస్థాయి సమావేశానికి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఉదయం 10 గంటలకు నరేన్ గార్డెన్ కు హాజరయ్యి కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలు విసిగెత్తిపోయారని, అస్తవ్యస్త నిర్ణయాలతో ప్రజలు సతమతమైపోతున్నారని కెసిఆర్ పాలనే బాగుందన్న అభిప్రాయం ప్రజల్లో ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ బిఆర్ఎస్ పార్టీలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పై ఉందని పిలుపునిచ్చారు.

# మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పోరేటర్ మందడి శ్రీనివాసరావు.





నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి): శుక్రవారం పద్మ విభూషణ్ కేంద్ర మాజీ మంత్రివర్యులు మెగాస్టార్ చిరంజీవి గారి పుట్టినరోజు సందర్భంగా కె పి హెచ్ బి డివిజన్ రమ్య గ్రౌండ్ లోని ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు హాజరయ్యి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాన్ని నమ్ముకుని సంకల్పమే ఆయుధంగా లక్ష్యాన్ని చేరుకోవడం చిరంజీవిని చూసే నేర్చుకోవాలని, ఆయన సినిమాల ద్వారా వినోదాన్ని, విజ్ఞానాన్ని పంచడమే కాకుండా సమాజానికి తన వంతుగా నేత్రదానం, రక్తదానం వంటి చారిటబుల్ ట్రస్ట్ లు ఏర్పాటు చేసి ఎంతోమందినీ ఆదుకుని నేటి యువతకు మార్గదర్శకులుగా చిరంజీవి నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు మందలపు సాయిబాబా చౌదరి ,శ్యామల రాజు ,పాతూరి గోపి ,రాజేష్ రాయ్, భగవాన్,వలవల నాయుడు,మహిళా నాయకులు భవాని, చిరంజీవి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కోలుకొండ కడవెండి దేవరుప్పుల గ్రామాలలో 20 లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి ఆరోగ్య కేంద్రాలు ఎంతో సేవలు చేస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కామారెడ్డి గూడెం ప్రైమరీ స్కూలు నుండి పిఆర్ రోడ్డు పి హెచ్ సి వరకు కోటి 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న బీటి రోడ్డు పనులు ప్రారంభానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ధర్మ గడ్డ తండా నుండి సీతారాంపురం గ్రామం వరకు రెండు కోట్ల 75 లక్షల వ్యయంతో నిర్మించబడనన్నా బీటీ రోడ్లకు శంకుస్థాపన చేశారు, నిర్మల గ్రామం నుండి సీతారాంపురం గుండాల మండలం వరకు కోటి 50 లక్షల నిర్మించి బిటి రోడ్లకు శంకుస్థాపన చేసి ప్రారంభించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పలు గ్రామాల్లో చేపట్టిన ఇంకుడు గుంతలు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, వారితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, మండల బిసి సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, తోటకూరి పాండు కృష్ణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

# చిరంజీవి పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి): శుక్రవారం పద్మ విభూషణ్ కేంద్ర మాజీ మంత్రివర్యులు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా కె పి హెచ్ బి టెంపుల్ బస్టాండ్ వద్ద సాయంత్రం ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, హాజరయ్యి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కష్టాన్ని నమ్ముకుని సంకల్పమే ఆయుధంగా లక్ష్యాన్ని చేరుకోవడం చిరంజీవిని చూసే నేర్చుకోవాలని. ఆయన సినిమాల ద్వారా వినోదాన్ని, విజ్ఞానాన్ని పంచడమే కాకుండా సమాజానికి తన వంతుగా నేత్రదానం, రక్తదానం వంటి చారిటబుల్ ట్రస్ట్ లు ఏర్పాటు చేసి ఎంతోమందినీ ఆదుకుని నేటి యువతకు మార్గదర్శకులుగా చిరంజీవి నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ సతీష్ అరోరా,బసవ శ్రీనివాస్ రావు, భరత్ కుమార్, ఉమామహేశ్వర రావు ,ఎల్ రాజా, చిరంజీవి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆగస్టు 31నాటికి స్పోర్ట్స్ స్కూల్ పనులన్నీ పూర్తి కావాలి

## స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ ఆగస్టు 22 నమస్తే హైదరాబాద్** హనుమకొండ : ఈ నెల 31వ తేదీ నాటికి హనుమకొండ జేఎన్ఎస్ లో తాత్కాలికంగా నిర్వహించనున్న స్పోర్ట్స్ స్కూల్ లో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కుడా కార్యాలయంలో హనుమకొండ జేఎన్ఎస్ లో తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో సౌకర్యాల కల్పన పై కుడా ఛైర్మన్ వెంకట్రాం రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, కలెక్టర్ స్నేహ శబరీష్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఇతర ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా స్పోర్ట్స్ స్కూల్ లో చేస్తున్న సౌకర్యాలు, వాటి పనుల పురోగతి, స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభోత్సవం, ఏర్పాట్లు తదితర అంశాలపై ఎమ్మెల్యేలు, కలెక్టర్, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్, స్పోర్ట్స్, ఆర్ అండ్ బీ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి చర్చించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలోనే మంచి వసతులు కలిగిన పాఠశాలగా ఉండాలని, వరంగల్ స్పోర్ట్స్ స్కూల్ బాగుందని విద్యార్థులు చాటిచెప్పే విధంగా సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఆగస్టు 31లోగా స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణకు సంబంధించిన అన్ని వసతులు, సౌకర్యాలు కల్పనకు సంబందించిన అన్ని పనులు పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్ స్కూల్ లో సౌకర్యాలు కల్పించడంలో అధికారులు ఆలస్యం చేయొద్దు అని అన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో స్పోర్ట్స్ స్కూల్ ను ప్రారంభించుకునే విధంగా ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. జేఎన్ఎస్ లో ఏర్పాటు చేసే స్పోర్ట్స్ స్కూల్ లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్, స్పోర్ట్స్ విద్యార్థులకు వసతి, భవనాలకు రంగులు వేయడం, లైట్లు, తదితర ఏర్పాట్లను సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో శాశ్వత స్పోర్ట్స్ స్కూల్ నిర్మాణానికి అన్నీ అనుకూలంగా ఉన్న భూములను త్వరగా గుర్తించాలని కలెక్టర్ స్నేహ శబరీష్ కు సూచించారు. హైదరాబాద్, ఇతర నగరాల్లోని స్పోర్ట్స్ స్కూల్స్ లో ఉన్న సౌకర్యాలు, సదుపాయాలను పరిశీలించాలన్నారు. వరంగల్ లో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు, సౌకర్యాల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా ప్రాముఖ్యతను చూపిస్తున్నారని పేర్కొన్నారు. మడిపల్లి, ధర్మసాగర్ ఏరియాలలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించాలన్నారు. అలాగే క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు సంబందించి స్థలాన్ని వెంటనే గుర్తించాలని తెలిపారు. ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల వద్ద ఉన్న 22ఎకరాలు క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు అనువైన స్థలం అని వెల్లడించారు. ఆ స్థల సేకరణకు ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించెందుకు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, కూడా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వీలైనంత తొందరగా స్థల సేకరణ పూర్తి చేయాలనీ అన్నారు.

దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నగరానికి అతి దగ్గరలో ఉన్న దేవునూరు గుట్టలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హామీ ఇచ్చారని తెలిపారు. దీనిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎకో టూరిజం డెవలప్ చేయడం ద్వారా ఆ ప్రాంతం మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా యువజన క్రీడాధికారి అశోక్ కుమార్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌గా ఐలయ్య




**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 22)** నేర నియంత్రణ విభాగంలో, శాంతి భద్రత పరిరక్షణలో ఉత్తమంగా విధులు నిర్వహించినందుకుగాను నాగారం ఎస్ఐ ఎం.ఐలయ్య ఉత్తమ స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌గా ఎంపికైనారు. ఈ సందర్భంగా సూర్యాపేటలోని ఎస్పీ కార్యాలయంలో ప్రతినెల జరిగే నేర సమీక్షలో భాగాంగా జిల్లా ఎస్పీ నరసింహా నాగారం ఎస్ఐ ఐలయ్యను ప్రశంసిస్తూ నగదు రివార్డును అందజేశారు. ఉత్తమ స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌గా ఎంపికైన ఎస్ఐ ఐలయ్యను పోలీసు సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, నాగారం సీఐ నాగేశ్వర్‌రావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామార్శించిన బీజేపీ నాయకులు



**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 22)** మండల పర్యిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన బీజేపీ మండల కన్వీనర్ ఎల్లాచారి అత్త చేపూరి పద్మ ఇటివల అనారోగ్యంతో మతి చెందారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు కుంభం కర్ణాకర్ శుక్రవారం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామార్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పేరాల భాషా, రాములు, సాయిలు, సురేష్, భాషబోయిన యాదగిరి, నీలం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి చెక్కు పంపిణీ



**కాజిపేట్ ఆగస్టు 22 నమస్తే హైదరాబాద్** గ్రేటర్ వరంగల్ 46 వ డివిజన్ మడికొండ గ్రామానికి చెందిన గడ్డం ఐలయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వస్కుల శ్రీను శుక్రవారం బాధ్యత కుటుంబానికి అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో నాయకులు నమిండ్ల కృష్ణ, ఇందిరమ్మ కమిటీ మెంబర్ శివ నాగరాజు, హనుమకొండ మల్లికార్జున్, రాజు, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు..

# ఇరు వర్గాల మధ్య గొడవ పలువురికి గాయాలు








**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండలం మర్రి కుంట తండా గ్రామపంచాయతీ లో బానోతు వీరన్న తండ్రి హచ్చు అతను తన సొంత ఇంటి ప్రహరీ గోడ కొరకు ముగ్గు వేపిస్తున్న సమయంలో నా స్థలం నీదాంట్లో ఉన్నది ప్రహరీ గోడ కు ముగ్గు వేయవద్దు అని బానోతు కిషన్ కుటుంబ సభ్యులు గొడవకు దిగారు దాంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది ఇరువురు గొడవపడ్డారు పెద్ద మనుషులు అక్కడ ఉండగా గొడవ ఎందుకు చేసుకుంటున్నారు ఏమైనా ఉంటే సరి చేసుకోండి అని సర్దుబాటు చెప్పిన వినకుండా గొడవ పడగా వీరన్న కుటుంబ సభ్యులకు గాయాలై వీరన్న పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా ఏఎస్ఐ గారు వివరాలు నమోదు చేసుకొని చికిత్స కొరకు హాస్పిటల్ కు పంపించారు.

# ఉద్యాన పంటల సాగుతో అధిక ఆదాయం



**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 22)** తక్కువ కాలంలో ఎక్కువ ఆదాయాన్ని అందించే ఉద్యాన పంటలను సాగుచేసి రైతులు అధిక ఆదాయం పొందాలని తుంగతుర్తి డివిజన్ ప్రాంతీయ ఉద్యాన అధికారిని వి. ప్రమిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉద్యాన పంటలను సందర్శించి మాట్లాడారు. ఆధిక ఆదాయాన్ని ఇచ్చే పండ్లు, కూరగాయలు, ఇతర ఉద్యాన పంటల సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున రాయితీలు ఇస్తూ రైతులను ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. ఉద్యాన శాఖలో వివిధ పథకాలకు సంబందించిన 2025%-%26 వార్షిక ప్రణాళికలు రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిందన్నారు. ఆయిల్ పామ్ విస్తరణ పథకం, సమగ్ర ఉద్యాన అభివద్ధి పథకం, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, సూక్ష్మ నీటి పారుదల పథకం, వెదురు మిషన్ వంటి పథకాలకు దరఖాస్తు చేసుకునే రైతులు ఉద్యాన అధికారులకు దరఖాస్తు చేసుకువాలని సూచించారు. పాత మామిడి తోటల పునరుద్ధరణ పథకం కింద రైతులకు ఎకరానికి రూ.9600 రాయితీ అందించడం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని ఉద్యాన పంటల సాగు వైపు మొగ్గు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ ఏరియా మేనేజర్ వి. శశికుమార్, ఉద్యాన విస్తరణ అధికారి రంగు ముత్యంరాజు, మహేంద్ర డ్రిప్ కంపెనీ డీసీఓ అఖిల్, రైతు పెసర సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహదేవపురంలో బాబు సూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం




**నమస్తే హైదరాబాద్ :**మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడు గారు సూపర్ సిక్స్ అని ఈ గడిచిన కాలంలో ప్రజలను ఎలా మోసం చేశారో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఎంత నష్టపోయారో ప్రజలకు వివరిస్తూ ప్రతి గడపకు వెళ్ళి ప్రజలకి వివరిస్తూ కందుకూరు మండలంలోని మహదేవపురం గ్రామ పంచాయతీలోని మాల్యాద్రి కాలనీలో బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం మండల వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు ఈదర రమేష్ , గుల్లా రోశయ్య, ఓరుగంటి నరసింగరావు, మదన్ మోహన్ రెడ్డి, పొటికలపూడి రమేష్, మాల్యాద్రి, రఘు, చందలూరి రాము, గంజాపు మాదవ, కందుకూరి శ్రీను, చంగా మాలకొండయ్య, చంగా సుబ్బరావు, కానాటి రామచంద్రయ్య, మండల వైయస్ఆర్ సీపీ సోషల్ మీడియా ప్రెసిడెంట్ పవన్, బొల్లిబోయున వేణు, పార్టీ కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటే కార్యక్రమం

**నమస్తే హైదరాబాద్ :**సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని స్థానిక రిషిత డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రపంచ జానపద దినోత్సవం భాగంగా డాన్స్ స్టూడెంట్స్ మొక్కలు నాటారు. డాన్స్ మాస్టర్ సతీష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వివిధ కార్యక్రమంలో మొక్కలు నాటాలని అలాగే ఆగస్టు 22 నాడు ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక కళాకారుడు జరుపుకునే డే ప్రపంచ జానపద దినోత్సవం అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పులిగిల్ల అఖిల్ నియామకం




**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం అప్పిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు పులిగిల్ల అఖిల్ కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల యూత్ ప్రధాన కార్యదర్శిగా నియామకమయ్యాడని మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీరెడ్డికి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పులిగిల్ల అఖిల్ అన్నారు .

# రైల్వేలో రాత్రి ప్రహరీ సిబ్బందికి ప్రాణపాయ పరిస్థితులు



**ఘట్కేసర్ ఆగస్టు 22 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ రైల్వే స్టేషన్ సెక్షన్ యూనిట్ నెంబర్ 3 లో పని చేస్తున్న రాత్రి ప్రహార సిబ్బంది ప్రాణాల సైతం ఫణంగా పెట్టి తమ విధులను నిర్వహిస్తున్నామన్నారు, రాత్రి సమయంలో పందులు నక్కలు అడవి జంతువులు ఎదురు అవుతుండడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, రాత్రిపూట ట్రాక్ సమీపంలో విధులు నిర్వహిస్తున్నప్పుడు, మరి ప్రమాదకరంగా మారడం జరిగింది. భద్రత కోసం కనీసం ఇద్దరు సిబ్బందిని త్రి ఏ మరియు త్రి బి పహార విధులను పంపాలని సిబ్బంది కోరుతున్నారు. రైల్వే అధికారులు రక్షణ చర్యలు తీసుకొని రాత్రి ప్రహార సిబ్బంది ప్రాణాలను రక్షించాలని, వారికి అవసరమైన భద్రతా చర్యలు త్వరగా తీసుకోవాలని సిబ్బంది విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి నరసింహారావు, సిహెచ్ ప్రవీణ్, కె భాస్కర్, జక్కి బాబు, ఎస్ సుధాకర్, జనగాం బాబు, ఏ శ్రీనివాస్, జి సురేష్, పి వెంకటేష్ వి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

### మండల పరిధిలోని ఆయా గ్రామాల పోలీస్ అధికారులు



**నాగారం నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 22)** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మండల పరిధిలో వివిధ గ్రామాల పోలీస్ అధికారులు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ కే. నరసింహ ఉత్తర్వుల ప్రకారం నాగారం మండల ఎస్సై ఐలయ్య ఆదేశానుసారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో అధిక సంఖ్యలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి పైన జీవ ప్రాణి మనుగడకు మొక్కలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. మొక్కలు కార్బన్డయాక్సైడ్ ను గ్రహించి ప్రాణవాయువైన ఆక్సిజన్ ను అందిస్తాయని,భూమి పైన జీవాన్ని నిలబెట్టడంలో మొక్కలు కీలకమని తెలియజేశారు. మొక్కలు గ్రీన్ హౌస్ వాయువులను గ్రహించడం ద్వారా వాతావరణ మార్పులు నియంత్రించడంలో సహాయపడతాయని అన్నారు. నీటి నిలువచేసి నేల కోతను అరికడతాయని తెలిపారు. మొక్కలు ఆహారంగా,కలప మరియు వన్య ప్రాణులకు ఆవాసంగా,అనేక ఔషధాలలో ఉపయోగించబడుతున్నాయని తెలిపారు. కాలుష్యాన్ని నియంత్రించడానికి మొక్కలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల పోలీస్ అధికారులు సిహెచ్ నరసింహ ఆనంద్ భాస్కర్ ఎల్లయ్య రాము లావణ్య రవీందర్ యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు



**నాగారం, నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 22)** ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం చేపట్టిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం కర్ణాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ప్రజా సమస్యలను గాలికొదిలేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సెక్రటేరియల్ ముట్టడికి వెళుతున్న బీజేపీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం హేయమైన చర్యని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తుందన్నారు. ప్రశ్నించే వారిని ప్రభుత్వం అరెస్టులు చేయిస్తూ, రాష్ట్రంలో నియంత పాలనను సాగిస్తుందన్నారు. అరెస్టయిన వారిలో బీజేపీ నాయకులు దేశగాని నర్సయ్య, బాషబోయిన యాదగిరి, నీలం లింగయ్య, మల్లేపాక ఎలేందర్, గండెల ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

# మండల స్థాయి ఎఫ్ ఎల్ ఎన్ టి ఎల్ ఎం (బోధనోపకరణలు)మేళ





**నమస్తే హైదరాబాద్ :** వీపనగండ్ల :వీపనగండ్ల మండలం కేంద్రంలోని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయుల యొక్క మండల స్థాయి ఎఫ్ ఎల్ ఎన్ టి ఎల్ ఎం (బోధనోపకరణలు)మేళ మండలంలో శుక్రవారం రోజు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క టి ఎల్ ఎం మేళాలో మండల పరిధిలోని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత స్థాయికి సంబంధించి మండలంలోని 17పాఠశాలల యొక్క ఉపాధ్యాయులు తాము తయారు చేసుకొచ్చిన బోధనోపకరణములను ప్రదర్శించడం జరిగింది. ఈ యొక్క మేళాను మండల తహసిల్దార్ గారు మరియు మండల ఎంపీడీవో గారు మరియు ఎంఈఓ గారు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ గారు మరియు మండల ఎంపీడీవో గారు ఉపాధ్యాయులు ప్రదర్శించిన బోధనోపకరణములను సందర్శించి చూడడం జరిగింది ఈ సందర్భంగా మండల విద్యాధికారి నరసింహ మాట్లాడుతూ ఉపాధ్యాయులు చక్కని బోధనోపకరణములు తయారుచేసి ప్రదర్శించారని ప్రశంసించడం జరిగింది. ఇదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు సులభరీతిగా పాఠ్యాంశాలు అర్థమయ్యే విధంగా బోధనోపకరణములు తయారు చేసి బోధించాలని సూచించారు. మండల స్థాయిలో ఈ విధంగా టిఎల్ఎం మేళ నిర్వహించడం వల్ల ఉపాధ్యాయులు బోధనోపకరణములు తయారు చేయడంలో మెలకువలు నేర్చుకొని మరింత చక్కగా బోధనోపకరణములు తయారు చేయడానికి అవకాశం ఉంటుందని, వారు తమ పాఠశాలలో అలాంటి బోధనోపకరణములు తయారుచేసి ప్రదర్శించడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా ఈ యొక్క మేళాలో అన్ని పాఠశాలలు చక్కని బోధనోపకరణములు ప్రదర్శించడం జరిగిందని అభినందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వీరితోపాటు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు భాను ప్రకాష్, శ్రీనివాసులు మరియు సి ఆర్ పి లు వెంకటేష్, నాగరాజు మరియు మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# కొలువు దీరిన ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన నూతన పాలకవర్గం..

### నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చైర్మన్ మార్నేనీ..







**నమస్తే హైదరాబాద్ :** -ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఐనవోలు మల్లికార్జున స్వామి దేవస్థాన నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు..

ఈ సందర్భంగా ఆలయ అధికారులు,ఎమ్మెల్యే నాగరాజు, చైర్మన్ మార్నేని కి పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందచేయడం జరిగింది..

అనంతరం నూతన పాలకవర్గం సభ్యులతో ఆలయ ఈఓ ప్రమస్వీకారం చేయించగా ఆలయ నూతన చైర్మన్ గా ఎన్నికైన కమ్మగోని ప్రభాకర్ గౌడ్ ను మరియు పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే నాగరాజు మరియు టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని లు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది...

తదనంతరం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ ను కుర్చీలో కూర్చోబెట్టి శాలువాతో సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు...

# భూసారం పెరగాలంటే రైతులు నానో యూరియా ను ఉపయోగించి భూసారాన్ని పెంచుకోవాలన్న ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి...

### డ్రోన్ పని విధానాన్ని పర్యవేక్షించిన ఎమ్మెల్యే నాగరాజు...





**నమస్తే హైదరాబాద్ :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని కడారిగూడెం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటలకు నానో యూరియ డ్రోన్ ద్వారా ఎలా పిచికారీ చెయ్యాలని చూపించే ప్రదర్శనను పర్యవేక్షించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రైతులంతా యూరియను చల్లి భూ సారాన్ని తగ్గిస్తున్నారని మన శాస్త్రవేత్తలు ప్రయోగాలు చేసి భూ సారాన్ని పెంచి,ఆరోగ్యకరమైన పంటలను అందించే విధానంగా మారాలని విజ్ఞప్తి చేశారు

ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ రాంరెడ్డి,అగ్రికల్చర్ అధికారి విజయ్ కుమార్,తహసీల్దార్ విజయసాగర్,మార్కెట్ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, , గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజ మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాను ప్రసాద్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుళ్ళ యాకాంతం తదితరులు పాల్గొన్నారు...

# కార్మికులకు గుడ్‌న్యూస్.. ఇకపై ఈ సేవలకు ఆధార్ అవసరం లేదు!

వివిధ ప్రభుత్వ పథకాలకు ఆధార్ తప్పనిసరి అనే నిబంధన విస్తృతంగా ఉన్న వేళ, కార్మిక మంత్రిత్వ శాఖ కీలకమైన ప్రకటన చేసింది. ఉద్యోగుల రాష్ట్ర బీమా సంస్థ (%జుూ×జ%) ప్రయోజనాలను పొందేందుకు ఆధార్ ధృవీకరణ తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం లక్షలాది మంది కార్మికులకు ఎంతో ఉపశమనం కల్పించనుంది.ఆధార్ బదులు ఇతర పత్రాలు: ఆధార్ లేనివారు, లేదా దాన్ని ఉపయోగించడానికి ఇష్టపడనివారు ఇకపై పాస్‌పోర్ట్, పాన్‌కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ఇతర గుర్తింపు పత్రాలను ఉపయోగించి ఈఎస్ఐసీ సేవలను పొందవచ్చని మంత్రిత్వ శాఖ తెలియజేసింది. ప్రయోజనాల పంపిణీని సరళతరం చేయడానికే ఆధార్‌ను ప్రవేశపెట్టారు. కేవలం దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఇది దోహదపడుతుంది. కానీ, ఆధార్ లేనంత మాత్రాన సేవలు నిరాకరించబోరని %జుూ×జ% స్పష్టం చేసింది. లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో కార్మిక శాఖ మరిన్ని వివరాలు వెల్లడించింది. ఆయుష్మాన్ భారత్ పథకంలోని ఆసుపత్రులతో భాగస్వామ్యం, శాశ్వత వైకల్యం, మరణాలకు పరిహార రేట్లు పెంచడం,

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి...



దివిటీపల్లె గ్రామ అంగన్వాడి భవన నిర్మాణానం కోసం 15.30 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి...

కదారిగూడెం గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం సుమారు 20 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి..

స్వయంగా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ యూరియ విషయంలో మాదే తప్పని మీడియా ముందే ఒప్పుకున్నారు...

గత ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు...

గ్రామాలల్లో ఒక్క ఇల్లు ఇవ్వలేని వారు ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బధనామ్ చేస్తున్నారు...

రాష్ట్రంలో యూరియ కొరత లేకున్నా కావాలని రైతులను తప్పుదోవపట్టిస్తున్నారన్న ఎమ్మెల్యే నాగరాజు...





**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర - 2025 కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధి లోని దివిటిపల్లి గ్రామంలో శుక్రవారం రోజున ఎం జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ నిధులు 12.30 లక్షల రూపాయలతో మంజూరైన నూతన అంగనవాడి భవన నిర్మాణానికి మరియు కడారి గూడెం గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం సుమారు 20 లక్షల రూపాయల నిధులతో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవితో కలిసి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు...ఈ కార్యక్రమం సందర్భంగా దివిటిపల్లి గ్రామానికి అంగన్వాడి భవనం మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ భవనం మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే నాగరాజుకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు... తొలుత ఎమ్మెల్యే నాగరాజుకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడి స్కూల్ పిల్లలు... అనంతరం పనుల జాతరలో భాగంగా ఎం జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ ఉపాధి హామీ కూలీల లబ్ధిదారులకు పశువుల కొట్టం, మామిడి తోట పెంపకం కోసం మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి...

తదనంతరం వన మహోత్సవంలో భాగంగా స్కూల్ ఆవరణలో చెట్లను నాటిన ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి..

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-...

తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పనుల జాతరలో భాగంగా ఎం జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ పనులలో భాగంగా దివిటిపల్లి గ్రామానికి సుమారు 15 లక్షల రూపాయల తో అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేసి పశువుల కొట్టం, మామిడి తోట పెంచకం కోసం ఉపాధి హామీలకు మంజూరు పత్రాలను అందజేశామన్నారు..

ప్రైవేట్ స్కూల్లకు ధీటుగా అంగన్వాడి స్కూల్ లను అందుబాటులోకి తీసుకొని వచ్చి పిల్లలు వస్తువులు, రంగులు గుర్తుకు పట్టే విధంగా శిక్షణ అలాగే ఊర్లో పిల్లలను అంగన్వాడిలో వదలి వారి పనులకు వెళ్తారు కావున అంగన్వాడి వర్కర్ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు.ఈ నూతన అంగన్వాడి భవన నిర్మాణాన్ని మనమే నిర్మాణం చేసుకుందాం అన్నారు. గ్రామస్తులు ఎవరు పిల్లలను ప్రైవేట్ స్కూల్ లకు పంపద్దనీ ప్రభుత్వ స్కూల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రైవేట్ స్కూల్లకు ధీటుగా ప్రభుత్వ స్కూల్లను తీర్చిదిద్దుతు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెల్తుందన్నారు.

అలాగే మన వర్ధన్నపేట నియోజకవర్గం గత పాలకుల నిర్లక్ష్యంతో చాలా వెనకడిపోయింది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక సుమారు 18 నెల్ల కాలంలో విద్యార్థుల కోసం 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తీసుకొని రావడం జరిగింది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు...

ఈ గ్రామానికి 12 ఇందిరమ్మ ఇళ్లలను కేటాయించడం జరిగింది అన్నారు. అందులో సుమారు ఇప్పటికి 9 ఇండ్లు నిర్మానం పూర్తి చేసుకునే విధంగా ఉన్నాయిన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి 3500 ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించగా నాది దళిత నియోజకవర్గం నాకు ఇంకో 1500 ఇండ్ల కేటాయించమని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు..

రాష్ట్రం లో బి.ఆర్.ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటై కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రాష్ట్రానికి కష్టాలు వచ్చాయన్నట్లు సృష్టిస్తున్నారని ఇలాంటి వారిని అడ్డుకోవాలని అన్నారు.నిన్న మీడియా సమావేశంలో కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ మేము సరైన అంచనాలు చెయ్యలేక పోయాం మాదే తప్పిదం అని ఒప్పుకోవడం జరిగిందని,రాష్ట్రానికి రావాల్సిన కోటా రెండు రోజుల్లో రానుందని తెలిపారు.రైతులు ఎవ్వరు అధైర్య పడొద్దని అన్నారు.రాష్ట్రాన్ని దోచుకున్నోళ్లు,రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన గత పాలకులు రాబందుల వలే ఇక్కడిక్కడే తిరుగుతూ మోసపూరిత మాటలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తూ తిరుగుతున్నాడాని ఎద్దేవాచేశారు.

బదులుగా నానో యూరియా లిక్విడ్ డ్రోన్ తో స్పేర్ చేసే విధంగా వ్యవసాయ శాఖ రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు..

ప్రజలందరూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు మళ్లీ కర్రు కాల్చి వాత పెట్టాలని విజ్ఞప్తి చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థులు వస్తే ఎన్నికలలో ఆశీర్వదించాలని కోరారు....

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిడబ్ల్యు ఓ రాజమణి, పంచాయితీ ఈఈ ఇజ్జగిరి, వర్ధన్నపేట ఏఎంసీ ఛైర్మన్ నరకుడు వెంకటయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, మండల మహిళ అధ్యక్షురాలు మార్పట్ల అరుణ - సాయికుమార్, మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## పోలీస్ సిబ్బందికి కంప్యూటర్ అంద జేత



**నమస్తే హైదరాబాద్ :**నెల్లూరు జిల్లా పోలీసు శిక్షణా కళాశాల) లో ప్రారంభం కాబోతున్న పోలీస్ కానిస్టేబుల్ శిక్షణలో భాగంగా కానిస్టేబుల్స్ కు సైబర్ క్రైమ్ పై అవగాహన,నూతన సాంకేతికత పై శిక్షణ ఇచ్చే కార్యక్రమంలో భాగంగా.. బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల తరపున అధునాతన కంప్యూటర్ ను కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఎస్.ఐ బి.మహేంద్ర గారికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు లు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు తర్లుపాడు ఎస్సై బ్రహ్మానాయుడు

**నమస్తే హైదరాబాద్ :**.తర్లుపాడు ఆగస్టు 22,ఈనెల 27 వ తారీఖున వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయకుని మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఎస్సై బ్రహ్మనాయుడు తెలిపారు. వినాయక ఉత్సవాలకు అనుమతుల కోసం ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రత్యేకంగా %స్త్రుఅవంష్ఠ బ్ఝిజ.అవ్% అనే వెబ్సైట్ ప్రారంభించినట్లు తెలిపారు. మండపాల నిర్వాహకులు ఈ వెబ్సైట్ ద్వారా సింగిల్ విండో విధానంలో ఆన్లైన్ లో అనుమతులు పొందవచ్చు. అనుమతులు పొందటానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు

ఈ సందర్భంగా ప్రజలందరూ కింది సూచనలను పాటించవలసిందిగా విజ్ఞప్తి:

గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునే వారు ముందుగా పోలీస్ శాఖ, గ్రామ రెవిన్యూ మరియు విద్యుత్ శాఖ వారి అనుమతి తీసుకోవాలి.

మండపాలలో శబ్ద యంత్రాలను (డీజే, సౌండ్ సిస్టమ్) రాత్రి 10 గంటల తరువాత వినియోగించరాదు.

ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా మండపాల ఏర్పాటు చేయాలి.

మద్యం సేవించి పండుగల్లో పాల్గొనరాదు.

అశాంతి కలిగించే నినాదాలు, పాటలు, ప్రవర్తన పూర్తిగా నిషేధం.

నిమజ్జనం సమయంలో క్రమశిక్షణ పాటించి, పోలీసులు సూచించిన మార్గాలనే ఉపయోగించాలి.

మండప నిర్వాహకులు సీసీ కెమెరాలు, ఫైర్ ఎక్స్టింగ్విషర్ వంటి భద్రతా చర్యలు చేపట్టాలి.

ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

వినాయక విగ్రహమును ఏర్పాటు చేసుకొనుటకు మండపం యొక్క కమిటీ మెంబర్స్ పోలీస్ వారి పర్మిషన్ కొరకు పోలీస్ యాప్ లో నమోదు చేసుకున్న ట్లయితే, సరైన పత్రాలు ఉన్నట్లయితే అందులోనే పర్మిషన్ కూడా జారీ చేయబడుతుంది. వినాయక మండపాలు ఏర్పాటు చేసిన వారు రాత్రి సమయంలో మండపం వద్దనే పడుకుని అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండవలెను.

వినాయక మండపాలు ఏర్పాటులో బలవంతపు చందాలు వసూలు చేయరాదు



అట్లు ఎవరైనా చేసిన యెడల పోలీసువారికి 112 కి కాల్ చేసి తెలియపరచగలరు.

వినాయక విగ్రహాల ఊరేగింపు సమయంలో గానీ మండపాల వద్ద గాని బాణసంచా పేల్చడం చేయరాదు.

ప్రజలందరూ పోలీసులు ఇచ్చే సూచనలు పాటించి, వినాయక చవితి పండుగను శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని తెలిపారు.

## చైతన్య స్కూల్ విద్యార్థులను అభినందించిన పి ఈటిలు, కోచ్ లు



**నమస్తే హైదరాబాద్ :**గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగినటువంటి అండర్-22(గర్ల్స్)వాలీబాల్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరచిన జి ఆర్ సి ఆర్ కే శ్రీచైతన్య విద్యార్థులు...ఫస్ట్ మ్యాచ్ బాపట్ల జిల్లా టీమ్ పై, రెండోవ మ్యాచ్ నెల్లూరు జిల్లా టీమ్ పై గెలిచి...ఫైనల్లో ఎన్టీఆర్ జిల్లా టీమ్ తో మంచి పోటీనిచ్చి స్వల్ప తేడాతో ఓటమి చెంది, 7 జిల్లాల స్థాయిలో,జరిగినటువంటి పోటీల్లో,రెండవ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా జి ఆర్ సి ఆర్ కే విద్యార్థులను అక్కడున్న కోచ్ లు,పీఈటీలు మరియు స్కూల్ డైరెక్టర్స్ రాము , కవిత, అభినందించారు అలాగే సీనియర్ వాలీబాల్ ప్లేయర్ అయినటువంటి శాప్ డైరెక్టర్ అరికపూడి రమణారావు వాలీబాల్ టీం అభినందించారు ఈ సందర్భంగా హాజరైనటువంటి పీఈటీలు, కోచ్లు,శాప్ డైరెక్టర్ మాట్లాడుతూ ఒక ప్రైవేట్ స్కూల్ అయి ఉండి కూడా స్పోర్ట్స్ పట్ల ఎంత ప్రాధాన్యత ఇస్తున్న స్కూల్ డైరెక్టర్ రాముని ప్రత్యేకంగా అభినందించారు

## ప్రకాశం ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్లేస్‌మెంట్ విజయం

### స్మార్ట్‌బ్రెయిన్స్ టెక్నాలజీస్‌లో 17 మందికి అవకాశాలు



**నమస్తే హైదరాబాద్ :** ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో విద్యార్థులు మరోసారి ప్రతిభ చాటుకున్నారు. శిక్షణ %ఄ% నియామక విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ డ్రైవ్‌లో ప్రముఖ ఐటీ సంస్థ స్మార్ట్‌బ్రెయిన్స్ టెక్నాలజీస్ విద్యార్థులను ఎంపిక చేసింది. గ్రూప్ డిస్కషన్, వన్ టు వన్ ఇంటర్వ్యూ రౌండ్ల అనంతరం మొత్తం 17 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ %-‘విద్యార్థుల కెరీర్ ఎదుగుదల మా ప్రధాన లక్ష్యం. పరిశ్రమల అవసరాలకు తగ్గ శిక్షణ అందించడంలో మా కళాశాల ఎల్లప్పుడూ ముందుంటుంది. ప్రతి సంవత్సరం జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు మా క్యాంపస్‌కు రావడం ప్రమాణాలపై ఉన్న నమ్మకానికి నిదర్శనం. ఈ విజయవంతమైన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో కృషి చేసిన ఇనిస్టిట్యూట్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. వడ్డి విక్రం రెడ్డి కి ప్రత్యేక అభినందనలను తెలియజేశారు. ఆయన కృషి వలననే మా విద్యార్థులకు ప్రతిష్టాత్మక సంస్థల్లో అవకాశాలు లభిస్తున్నాయి” అన్నారు.ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. రవికుమార్ పేర్కొంటూ %-‘ప్రకాశం ఇంజినీరింగ్ విద్యార్థులు ప్లేస్‌మెంట్లలో సాధిస్తున్న విజయాలు గర్వకారణం.

# సినిమా



## చిరంజీవి రిజెక్ట్ చేసిన కథతో జూనియర్ ఎన్టీఆర్ సినిమా.

భారతీయ సినిమా ఇండస్టరీలో మెగాస్టార్ చిరంజీవికి ఒక ప్రత్యేక స్థానముంది. కేవలం తన నటనతోనే కాకుండా డ్యాన్స్‌లతో సినిమా ఇండస్ట్రీ రికార్డులను తిరగ రాసేశారు చిరంజీవి. 150 కు పైగా సినిమాలు చేసిన చిరంజీవి కెరీర్ లో ఎన్నో ఇండస్ట్రీ హిట్స్, బ్లాక్ బస్టర్లు ఉన్నాయి. రాజకీయాల కారణంగా మధ్యలో గ్యాప్ తీసుకున్నప్పటికీ ఖైదీ నంబర్ 150తో సెకెండ్ ఇన్నింగ్స్ ను గ్రాండ్ గా షురూ చేశారు చిరంజీవి. ఆ తర్వాత సైరా, నరసింహా రెడ్డి, గాడ్ ఫాదర్, వాల్తేరు వీరయ్య సినిమాలతో మళ్లీ రికార్డుల వేట మొదలు పెట్టారు. ప్రస్తుతం ఈ స్టార్ హీరో చేతిలో ఏకంగా నాలుగు క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర, అనిల్ రావిపూడితో మన శంకర వర ప్రసాద్ గారు సినిమాలు చేస్తున్నారు చిరంజీవి. అలాగే వాల్తేరు వీరయ్య దర్శకుడు కే.ఎస్. రవీంద్ర, దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలలతోనూ మెగాస్టార్ ప్రాజెక్టులు ఫిక్స్ అయ్యాయి. అయితే చాలా మంది హీరోల్లాగే చిరంజీవి కెరీర్ లో మధ్యలో ఆగిపోయిన సినిమాలు, రిజెక్ట్ చేసిన మూవీస్ చాలా నే ఉన్నాయి. రామ్ గోపాల్ వర్మతో చెప్పాలని ఉంది, సింగీతం శ్రీనివాసరావుతో భూలోక వీరుడు, సురేష్ కృష్ణ దర్శకత్వంలో అబు తదితర సినిమాలు సెట్ పైకి వెళ్లకుండానే ఆగిపోయాయి. ఇదే క్రమంలో చిరంజీవి రిజెక్ట్ చేసిన కొన్ని కథలతో ఇతర హీరోలు సినిమాలు చేసి బ్లాక్ బస్టర్లు కొట్టారు. మరికొందరు బోల్తా పడ్డారు. చిరంజీవి, ఎన్టీఆర్ ల విషయంలో కూడా ఒకసారి ఇలాగే జరిగింది. చిరంజీవి వద్దన్న సినిమాతో తారక్ ఓ సినిమా చేశాడు. రిలీజ్ కు ముందు ఎంతో హైప్ క్రియేట్ చేసిన ఆ మూవీ తీరా రిలీజయ్యాక భారీ డిజాస్టర్ గా నిలిచింది.

ఇంతకీ ఆ మూవీ ఏదనుకుంటున్నారా? పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఆంధ్రావాలా. అప్పట్లో ఈ సినిమా క్రేజ్ మాములుగా లేదు. కేవలం మూవీ ఆడియో ఫంక్షన్ కే లక్షలాది మంది అభిమానులు తరలివచ్చారు. అప్పుడే కాదు ఇప్పటికీ ఈ రికార్డు అలాగే ఉంది. ఇలా ఎన్నో అభిమానుల భారీ అంచనాల మధ్య రిలీజైన ఆంధ్రావాలా ఆడియెన్స్ ను ఏ మాత్రం మెప్పించలేకపోయింది. అయితే ఈ సినిమా కథను మొదట చిరంజీవికే చెప్పారట పూరి జగన్నాథ్. అయితే అప్పటికే మెగాస్టార్ చేతిలో పలు సినిమాలు ఉండడంతో పూరి సినిమాపై పెద్దగా ఆసక్తి చూపించలేదట. దీంతో డైరెక్టర్ ఎన్టీఆర్ కు కథ చెప్పి సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లారట. ఈ సినిమాలో ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం పోషించిన సంగతి తెలిసిందే. సినిమా హిట్ కాకపోయినా ఇందులోని పాటలు మాత్రం ఇప్పటికీ ఎక్కడో ఒక చోట వినిపిస్తుంటాయి.





## పచ్చి వెల్లుల్లి తింటే ఏమౌతుందో తెలుసా..?

వంటల్లో రుచి కోసం వాడే వెల్లుల్లిలో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. మన పూర్వీకులు దీనిని ఆహారంలో చేర్చుకోవడానికి ముఖ్య కారణం ఇదే. ఉడికించిన వెల్లుల్లి కంటే.. పచ్చి వెల్లుల్లి తింటే దానిలోని పోషకాలు మన శరీరానికి పూర్తిగా అందుతాయి. రోజూ ఒక వెల్లుల్లి రెబ్బ తినడం వల్ల కలిగే లాభాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.వెల్లుల్లిలో ముఖ్యంగా అలిసిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది శరీరంలోని హానికరమైన బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. అంతేకాకుండా ఇందులో ఉండే యాంటీ వైరల్ లక్షణాలు వైరస్ ఇన్ఫెక్షన్ల నుంచి కూడా మనల్ని కాపాడతాయి.వెల్లుల్లి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు

రోగనిరోధక శక్తి.. అలిసిన్‌లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. రోజూ ఒక వెల్లుల్లి రెబ్బ తింటే జలుబు, దగ్గు, జ్వరం లాంటి చిన్న చిన్న సమస్యలు రాకుండా ఉంటాయి.


రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతుంది.. మధుమేహ వ్యాధి ఉన్నవారికి వెల్లుల్లి చాలా ఉపయోగపడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా నియంత్రణలో ఉంచుతుంది.

మెదడు ఆరోగ్యానికి మేలు.. వెల్లుల్లిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరచి.. వయసు పెరిగే కొద్దీ వచ్చే జ్ఞాపకశక్తి సమస్యలను, అల్జీమర్స్ వంటి వ్యాధులను నివారిస్తాయి.

శరీరాన్ని శుభ్రం చేస్తుంది.. వెల్లుల్లి శరీరంలో ఉండే సీసం, ఆర్సెనిక్ వంటి హానికరమైన లోహాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది.

జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది.. రోజూ పచ్చి వెల్లుల్లి తినడం వల్ల జీర్ణ ఎంజైమ్స్ బాగా విడుదల అవుతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచి.. గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇస్తుంది.

గుండెకు రక్షణ.. వెల్లుల్లి రక్తపోటును తగ్గిస్తుంది. చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి రక్తం గడ్డకట్టకుండా చూస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది.



## గుమ్మడి కాయ, గింజలు కాదు.. ఆకులతో మస్త్ ఆరోగ్యం.

అన్ని రకాల పండ్లు, కూరగాయలు ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, మనం గుమ్మడికాయ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఎందుకంటే..గుమ్మడి దాని గుణాల కారణంగా ఆరోగ్య నిధి అంటారు. ఇది మాత్రమే కాదు, ఆయుర్వేదంలో గుమ్మడికాయను మంచి ఔషధంగా కూడా వర్ణించారు. కానీ గుమ్మడికాయ, దాని గింజలతో పాటుగా దాని ఆకులు కూడా తింటారని, అవి రుచిలో, ఆరోగ్య పరంగా కూడా ప్రయోజనకరంగా ఉంటాయని మీకు తెలుసా. గుమ్మడికాయ ఆకులు ముఖ్యంగా మహిళల ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటాయి. గుమ్మడికాయ ఆకులు తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..మలబద్ధకం దూరం చేస్తుంది%౯. మీరు నిరంతరం మలబద్ధకంతో బాధపడుతుంటే గుమ్మడికాయ ఆకులు ఉపశమనం కలిగిస్తాయి. గుమ్మడికాయ ఆకులలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, మీరు దీన్ని ప్రతిరోజూ తీసుకుంటే మలబద్ధకం నుండి మీకు తక్షణ ఉపశమనం లభిస్తుంది. ఇది మాత్రమే కాదు ఇది కడుపుని క్లియర్ చేయడానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గుమ్మడికాయ ఆకులు గుండె సమస్య గ్యాస్ట్రిక్ సమస్యను నివారిస్తుంది.బలమైన ఎముకలు..

గుమ్మడికాయ ఆకులలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇందులో భాస్వరం కూడా ఉంటుంది. ఇది మీ ఎముకలను బలపరుస్తుంది. దంతాల అభివృద్ధిలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీరు దీన్ని ప్రతిరోజూ తీసుకుంటే, కీళ్ల నొప్పులు, అలసట నుండి ఉపశమనం లభిస్తుంది. ఇది ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

రక్తహీనతను నివారిస్తుంది%౯.

%గుమ్మడికాయ ఆకులలో మంచి మొత్తంలో ఇనుము కూడా ఉంటుంది. ఇది రక్తహీనతను నయం చేస్తుంది. ఋతుస్రావ సమయంలో కడుపు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. మీరు ఋతుస్రావ సమయంలో కూడా దీనిని తినవచ్చు.

## ప్రపంచ క్రికెట్ హిస్టరీలోనే 10 మంది దురదృష్టకర బ్యాటర్లు..



టెస్ట్ క్రికెట్‌లో 199 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔటైన 10 మంది దురదృష్టవంతులైన బ్యాట్స్‌మెన్స్ ప్రపంచంలో ఉన్నారు. ఈ 10 మంది బ్యాటర్స్ ఒకసారి తమ టెస్ట్ కెరీర్‌లో కేవలం 1 పరుగు తేడాతో డబుల్ సెంచరీ పూర్తి చేయలేకపోయారు. 199 పరుగుల వద్ద ఔటవడం బ్యాట్స్‌మన్‌కు చాలా నిరాశపరిచింది. ఇది ఒక బ్యాట్స్‌మన్‌కు పీడకల కావొచ్చు. ఎందుకంటే అతను తన కెరీర్‌లో చిరస్మరణీయమైన ఇన్నింగ్స్ ఆడాలనుకుంటున్నాడు. టెస్ట్ క్రికెట్‌లో 199 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔటైన ప్రపంచంలోని 10 మంది దురదృష్టవంతులైన బ్యాటర్లను ఓసారి చూద్దాం... ఏంజెలో మాథ్యూస్ (శ్రీలంక) %-% బంగ్లాదేశ్‌పై %౹15/05/2022ర%: 2022 మేలో బంగ్లాదేశ్‌తో జరిగిన చిట్టగాంగ్ టెస్ట్ మ్యాచ్‌లో శ్రీలంక బ్యాట్స్‌మన్ ఏంజెలో మాథ్యూస్ 199 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అవుటయ్యాడు. ఏంజెలో మాథ్యూస్ 397 బంతుల్లో 199 పరుగులు చేశాడు. ఇందులో 19 ఫోర్లు, 1 సిక్స్ ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ బౌలర్ నయీమ్ హసన్ చేతిలో ఏంజెలో మాథ్యూస్ బలి అయ్యాడు.

2. ఫాఫ్ డు ప్లెసిస్ (దక్షిణాఫ్రికా) %-% శ్రీలంకపై %౹26/12/2020ర%: 2022 డిసెంబర్‌లో శ్రీలంకతో జరిగిన సెంచూరియన్ టెస్ట్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ ఫాఫ్ డు ప్లెసిస్ 199 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అవుటయ్యాడు. ఫాఫ్ డు ప్లెసిస్ 276 బంతుల్లో 24 ఫోర్లతో సహా 199 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో ఫాఫ్ డు ప్లెసిస్‌ను శ్రీలంక బౌలర్ వానిందు హసరంగా అవుట్ చేశాడు.3. డీన్ ఎల్గర్ (దక్షిణాఫ్రికా) %-% బంగ్లాదేశ్‌పై %౹28/09/2017ర%: దక్షిణాఫ్రికా మాజీ బ్యాట్స్‌మన్ డీన్ ఎల్గర్ 2017 సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో 199 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అవుటయ్యాడు. డీన్ ఎల్గర్ 388 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్సర్లతో 199 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో డీన్ ఎల్గర్‌ను బంగ్లాదేశ్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహమాన్ అవుట్ చేశాడు.

4. కేఎల్ రాహుల్ (భారత్) %-% ఇంగ్లాండ్ %జం ౹16/12/2016ర%: డిసెంబర్ 2016లో ఇంగ్లాండ్‌తో జరిగిన చెన్నై టెస్ట్ మ్యాచ్‌లో భారత డాషింగ్ బ్యాట్స్‌మన్ కేఎల్ రాహుల్ 199 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అవుట్ అయ్యాడు. కేఎల్ రాహుల్ 311 బంతుల్లో 16 ఫోర్లు, 3 సిక్సర్లతో 199 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్‌ను ఇంగ్లాండ్ లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ అవుట్ చేశాడు.

5. స్టీవ్ స్మిత్ (ఆస్ట్రేలియా) %-% వెస్టిండీస్ %జం ౹11/06/2015ర%: 2015 జూన్‌లో వెస్టిండీస్‌తో జరిగిన జమైకా టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మన్ స్టీవ్ స్మిత్ 199 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అవుట్ అయ్యాడు. స్టీవ్ స్మిత్ 361 బంతుల్లో 21 ఫోర్లు, 2 సిక్సర్లతో 199 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ బౌలర్ జెరోమ్ టేలర్ చేతిలో స్టీవ్ స్మిత్ ఔటయ్యాడు.

6. ఇయాన్ బెల్ (ఇంగ్లాండ్) %-% దక్షిణాఫ్రికాపై %౹10/07/2008ర%: జులై 2008లో దక్షిణాఫ్రికాతో జరిగిన లార్డ్స్ టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ మాజీ బ్యాట్స్‌మన్ ఇయాన్ బెల్ 199 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అవుటయ్యాడు. ఇయాన్ బెల్ 336 బంతుల్లో 20 ఫోర్లు, 1 సిక్స్‌తో 199 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో ఇయాన్ బెల్‌ను దక్షిణాఫ్రికా బౌలర్ పాల్ హారిస్ అవుట్ చేశాడు.

7. మహ్మద్ అజారుద్దీన్ (భారత్) %- జం% శ్రీలంక %౹17/12/1986ర%: 1986 డిసెంబర్‌లో శ్రీలంకతో జరిగిన కాన్పూర్ టెస్ట్ మ్యాచ్‌లో భారత మాజీ కెప్టెన్ మొహమ్మద్ అజారుద్దీన్ 199 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔటయ్యాడు. ఈ మ్యాచ్‌లో మొహమ్మద్ అజారుద్దీన్ 16 ఫోర్లు, 1 సిక్స్ కొట్టాడు. ఈ మ్యాచ్‌లో శ్రీలంక బౌలర్ రవి రత్నాయకే చేతిలో మొహమ్మద్ అజారుద్దీన్ ఔటయ్యాడు.

8. యూనిస్ ఖాన్ (పాకిస్తాన్) %-% భారత జట్టుకు వ్యతిరేకంగా %౹13/01/2006ర%: 2006 జనవరిలో భారత్‌తో జరిగిన లాహోర్ టెస్ట్ మ్యాచ్‌లో పాకిస్తాన్ మాజీ బ్యాట్స్‌మన్ యూనిస్ ఖాన్ 199 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అవుట్ అయ్యాడు. యూనిస్ ఖాన్ 336 బంతుల్లో 26 ఫోర్లతో 199 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో యూనిస్ ఖాన్ రనౌట్ అయ్యాడు.

9. స్టీవ్ వా (ఆస్ట్రేలియా) %-% వెస్టిండీస్ %జం ౹26/03/1999ర%: 1999 మార్చిలో వెస్టిండీస్‌తో జరిగిన బార్బడోస్ టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ వా 199 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అవుటయ్యాడు. స్టీవ్ వా 376 బంతుల్లో 20 ఫోర్లు, 1 సిక్స్‌తో 199 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో స్టీవ్ వాను వెస్టిండీస్ బౌలర్ కర్ట్లీ ఆంబ్రోస్ అవుట్ చేశాడు.

10. సనత్ జయసూర్య (శ్రీలంక) %- జం% భారత్ %౹09/08/1997ర%: 1997 ఆగస్టులో కొలంబోలో భారత్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో శ్రీలంక మాజీ బ్యాట్స్‌మన్ సనత్ జయసూర్య 199 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔటయ్యాడు. సనత్ జయసూర్య 226 బంతుల్లో 21 ఫోర్లు, 2 సిక్సర్లతో 199 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో సనత్ జయసూర్యను భారత బౌలర్ అబే కురువిల్లా ఔట్ చేశాడు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..